

పెద్దపల్లి టౌన్ : ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి



పెద్దపల్లి టౌన్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కాల్వశ్రీరాంపూర్ : ప్రశాంత్ రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# దాసరిని గెలిపించాలని ప్రచారం



సుల్తానాబాద్ : ప్రచారం చేస్తున్న దాసరి పుష్పలతారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి /పెద్దపల్లి టౌన్, నవంబర్ 3: పెద్దపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాత్రి ఆరో వార్డులో ఎన్నికల ప్రచారం చేశారు. 16వవార్డులో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఇక్కడ కౌన్సిలర్ పెద్ది గీతాంజలి-వెంకటేశ్, వంశీ, శంకర్, సావిత్రి, రజిత, పాండురంగ రావు, జాపతి రాజు, పోలం మల్లేశం, పెర్క సంతోశ్, వేల్పుల సతీశ్, రాపెల్లి సతీశ్, మహిళలు పాల్గొన్నారు. 11వ వార్డు కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. 8వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకుడు వడ్డేపల్లి తిరుపతి ఆధ్వర్యంలో నాయకులు జాప సంపత్, జింక విఠల్, బడుగు అంజయ్య, బొంకూరి నరేశ్, ఈదునూరి మల్లేశ్, పెర్క కనుకయ్య, అజ్మత్, మోహబూబా, ఎండీ మహ్మద్,చిట్టిబాబు, అనిల్, రంజిత్, వైద శ్రీనివాస్,సలిగంటి శ్రీనివాస్, బొంకూరి సుభాష్, జింక శ్రీనివాస్, అరవింద్, ఎడెల్లి నర్సయ్య పాల్గొన్నారు. పెద్దపల్లి 35వ వార్డులో కౌన్సిలర్ దేవనంది రమాదేవి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అందిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నవీన్, సాయిరాజ్, సోహెల్, చందు, వీ రాజేశం, సంపత్, రోహిత్, నాగరాజు, విద్య సాగర్, కల్యాణి, రోహిణి, సాహితి, సూరజ్, కుమారస్వామి పాల్గొన్నారు.

**గులాబీ జెండాకు అండగా నిలువండి**

సుల్తానాబాద్, నవంబర్ 3 : పెద్దపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ గులాబీ జెండాకు అండగా నిలువాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి దాసరి పుష్పలతారెడ్డి ప్రజలను కోరారు. మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు ఆరెపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఇస్తున్న మ్యానిఫెస్టోను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేయాని ప్రజలను కోరారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతా రమేశ్, మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనికశ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్‌రావు, పట్టణ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి, కౌన్సిలర్లు, పసెడ్ల మమతాసంపత్, పారుపెల్లి జ్ఞానేశ్వరి, కూకట్ల గోపి, గొట్టం లక్ష్మి, అనుమాల అరుణబాపురావు, రెవెల్లి తిరుపతి, గుర్రాల శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యుడు సాజిద్, గొట్టం మహేష్, వాహిద్, రఫిక్ తదితరులున్నారు.

**-బీఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ పథకాలు .**

కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 3: పెద్దపల్లి నియోజక వర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి కోరారు. కూనారంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అభివృద్ధి చేసిన మనోహర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ బోడకుంట తిరుపతి, ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి రాజమల్లు, విండో చైర్మన్ గజవెళ్లి పురుషోత్తం, నాయకులు కొట్టె సమ్మయ్య, రవీందర్, కుంభం రాజు, సువర్ణ బిట్టు, బోట్కు రవీందర్, పత్తి కృష్టారెడ్డి, సరిత, వార్డు సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జూలపల్లి మండలంలో..**

జూలపల్లి, నవంబర్ 2 : కుమ్మరికుంటలో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని శుక్రవారం పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కంది చొక్కారెడ్డి ప్రారంభించారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కడానికి కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నినదించారు. అలాగే నాగులపల్లిలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. పెద్దాపూర్‌లో గ్రామ శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రచారం చేశారు. మనోహర్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ సర్పంచ్ మేచినేని సంతోశ్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు తమ్మడవేని మల్లేశం, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు విశారపు వెంకటేశం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, కొత్త మల్లేశం, కామ రాజు, కొత్త శ్రీధర్, కొప్పుల అజిత్, నల్లతీగల సతీశ్, గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, సూరిశెట్టి రాజేశం, లక్కాకుల శ్రీనివాస్, కందుకూరి వెంకటయ్య, మల్లారపు అంజయ్య, లక్కాకుల నర్సింగం, గొంటి శ్రీనివాస్, గండు సత్తయ్య అమిరిశెట్టి చిన్నగంగయ్య, కొండపెల్లి కృష్ణమూర్తి, తొగరు శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, గడ్డమీద శ్రీనివాస్, కల్లెపెల్లి అంజయ్య పాల్గొన్నారు.

**గ్రామాల్లో ఎంపీపీ పర్యటన**

సుల్తానాబాద్‌రూరల్,నవంబర్ 3: మండలంలోని రేగడి మద్దికుంట, అల్లీపూర్, రామునిపల్లి, కనుకుల గ్రామాల్లో ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు పర్యటించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఎంపీపీ సూచించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. పలు విషయాలపై ముఖ్య నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఇక్కడ సర్పంచులు మల్యాల శ్రీనివాస్, పోలు అంజయ్య, ఆర్‌బీఎస్ మండ లాధ్యక్షుడు బొయిని రాజమల్లయ్య, మండల కన్వీనర్ మైలారం నారాయణ, ఆయా గ్రామాల గ్రామశాఖల అధ్య క్షులు, ఉపసర్పంచులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటా తిరిగి దాసరి మనోహర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



జూలపల్లి : వృద్ధుడితో మాట్లాడుతున్న రఘువీర్‌సింగ్



పెద్దపల్లి : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎలిగేడు, నవంబర్ 3: స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడారు. మూడోసారి మనమే గెలుస్తున్నామని నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు తానిపర్తి మోహన్‌రావు, ఎలిగేడు మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య, నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సింగిల్ విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్‌రెడ్డి, బాపయ్య, న్యాతరి పోచాలు, పలువురు సర్పంచులు మండలం నుంచి తరలివచ్చిన పలువురు నాయ కులు కార్యకర్తలు పాల్గొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు బోయిని సతీశ్ తల్లి లస్మమ్మ (58) ఇటీవల మరణించగా ఆమె దశదినకర్మకు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లస్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుమారులను చెంతకు తీసుకొని అధైర్య పడవద్దని అక్కున చేర్చుకొని భరోసానిచ్చారు.

## ఎమ్మెల్సీ వాహనం తనిఖీ

సుల్తానాబాద్‌రూరల్,నవంబర్3: దుబ్బపల్లి వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు వాహనాన్ని పోసులు తనిఖీ చేశారు. ఎమ్మెల్సీ మంచిర్యాల వెళ్తుండగా దుబ్బపల్లి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు వాహనాన్ని ఆపారు. ఎమ్మెల్సీ వారికి సహకరించి వాహనాన్ని తనిఖీ చేయించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల అధికారులు, పోలీసులకు సహకరించాని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

## యాగంలో బీఆర్ఎస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్, నవంబర్3: ఎర్రవెల్లిలో జరుగుతున్న రాజశ్యామల యాగంలో కాల్వశ్రీరాంపూర్ బీఆర్ఎస్ నాయకుడు రాజేశ్వర్‌రావుతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. మూడోసారి ప్రజలు బీఆర్ఎస్ కు ఓటేసి సీఎం కేసీఆర్ కు ప్రజలు పట్టం కట్టనున్నారని పేర్కొన్నారు.

## జిల్లాకు చేరుకున్న వ్యయ పరిశీలకులు



ఎన్నికల వ్యయ పరిశీలకులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, నవంబర్3: అసెంబ్లీ ఎన్నికల వ్యయ పరిశీలకులు శుక్రవారం జిల్లాకు చేరుకున్నారు. పెద్దపల్లి నియోజకవర్గానికి ఆశిష్ యాదవ్, మంథని, రామగుండానికి సునీల్ శ్రీవాత్సవ్‌ను సీఈసీ నియమించింది. వీరు శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్‌ఖాన్‌తో సమావేశమయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్‌క్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాల పనితీరును కలెక్టర్ వారికి వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్ ఫ్రీ నంబర్, సీ విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కలెక్టర్, ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. కోడ్ ఉల్లంఘనలపై ఎన్నికల సిబ్బంది వ్యయ పరిశీలకులకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీసీవో శ్రీమాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్‌రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి వై తిరుపతి రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మెరాజ్ మహమూద్, కలెక్టరేట్ ఏవో శీనివాస్, సోషల్ మీడియా ఇన్‌చార్జి నరహరి, ఈడీఎం కవిత పాల్గొన్నారు.